# కోరిక

## డి.కె.చదువులబాబు

''ఒరేయ్ గిరీ, అఖి అంత అందంగా ఉంటుందా?''
ఆడిగాడు కృష్ణమూర్తి.

''ఔనురా. శరీరం రంగు పా పొంగుతో పోటీపడుతున్నట్లుంది. పెదాలు తేనెధారలు కురుస్తున్నట్లుంటా యి. నవ్వులు నవరత్నాల్లా వుంటాయి. ముక్కు సంధ్యాకిరణంలా ఉ ంటుంది. నక్షత్రాల్లాంటి కళ్ళు, వెన్నముద్ద ల్లాంటి బుగ్గలు, పిడికిట్లో ఇ దే నడుము...''

''అబ్బబ్బా, నీ వర్ణనలు ఆపరాబా . వింటుంటే ఉడుకెక్కిపోయేలా ఉంది. టోటల్‌గా కళ్ళు జిగేల్‌మనే అందమన్నమాట'' అన్నాడు మధ్యలోనే అడ్డుకుంటూ కృష్ణమూర్తి.

''ఔనురా. ఆమెకి పెళ్లికాకుండా నాకు ప డుంటే మూడుముళ్ళు వేసి స్వంతం చేసు నే వాణ్ణి''

''ఇప్పుడు మునిగిపో యిందేమీ లేదు. నీ ఎదు రింట్లో ఉంటూందంటు న్నావు. పెళ్లయి ఎనిమిదే ళ్ళయినా సంతానం లేదం టున్నావు. అలాంటోళ్ళు గప్‌చిప్‌గా వలలో పడిపో తారు. ట్రై చెయ్'' అన్నాడు కృష్ణమూర్తి భుజాలెగరేస్తూ.

''అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?''

''ఆ మాత్రం తెలియ కుంటే ఎలా



బ్రతుకుతా వురా! ఆమెకు పిల్లలు కావాలనే కోరికుంటుంది. పిల్లల్లేకుండా గొడ్రాలని నల్గురూ నాలుగుమాటలుంట టారు. పిల్లల్లేరని భర్త మరోదాన్ని కట్టుకు చ్చు. ఈ కాలం మొగాళ్ళలో పిల్లల్లేరనే నెపంతో రో పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేయాలనుకునే ళ్ళు చాలామందున్నారు. కోరికోరి ఏ ఆడపి సవ తిని తేవడాన్ని అంగీకరించదు. గుట్టుచ డు కాకుండా కడుపు తెచ్చుకుంటే భర్త తన కొంగునే వుంటాడు. గోటితో పోయేదా నికి గొడ్డలిదాకా ఎందుకని పిల్లల కోసం ఎవడో ఒకడి వలలో పడిపోవడానికి సిద్ధంగా ఉంటారు'' గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్తలా ఫోజుపెట్టి చెప్పాడు కృష్ణమూర్తి.

ఆ మాటలతో గిరిధర్‌కు చాలా ధైర్యం వచ్చే సింది. అఖిలను ముగ్గులోకి దింపటం చాలా సుల భమని అర్థమైపోయింది. కొంచెం ట్రై చేస్తే చిలక వచ్చి కౌగిలిలో వాలి పోతుందని సంతోష పడిపోయాడు.

''చాలా థాంక్స్‌రా, త్వరలోనే గుడ్‌న్యూస్‌తో వస్తా'' అంటూ షేక్‌హాండిచ్చాడు గిరిధర్.

''విష్‌యూ బెస్ట్ ఆఫ్ లక్'' అంటూ ఆశీర్వదిం చాడు కృష్ణమూర్తి.

ఆరోజు నుండే గిరిధర్ ప్రయత్నాలు మొదలుపె ట్టాడు. అఖిల, ఆమె భర్త స్వరూప్, అఖిల మామ గారు రంగారావుతప్ప వాళ్లింట్లో ఎవ్వరూ లేరు. రంగారావు గారి వయసు డెబ్బై సంవత్సరాలు పైనే. మంచి ఆరోగ్యంతో ఉంటాడు. స్వరూప్ ఆఫీస్‌కెడితే ముసలాయన అఖిలకు తోడుగా ఉంటాడు.

పేపర్ కోసం వెళ్ళి ముసలాయనతో పరిచయం పెంచుకున్నాడు. రెండురోజులు తిరిగే సరికి బాగా దగ్గరయ్యాడు. ఆయ నను ఇంతకుముందు ఏం చేసేవా రంటూ కది పాడు. తేనెతుట్ట కదిలినట్టు ఆయన మనసు కదిలింది. తన జీవితచరిత్ర, తన విజ యాలన్నీ ఏకరువు పెట్టాడు. ముసలాయనకు చెస్ అంటే ఇష్టం. ఆడేవాళ్ళు లేక అలా పడు న్నాడు. చాలామంది ముసలోళ్ళలానే తన గతాన్ని చెప్పుకోవటం ఆయన బలహీనతనీ, వినేవాళ్లు లేక అలా వున్నాడని పసిగట్టాడు గిరిధర్.

తాను చెప్పేవి వినే ఓ జీవి చాలా ఏళ్ళ తర్వాత

అడల్ట్స్ ఓన్లీ కథ! A

ఇటీవల జరిగిన ఓ సర్వేలో, దం[...]తుల్లో సెక్స్ పట్ల ఇంట్రెస్ట్ తగ్గుతూ వస్తోందిట. దానికి కారణా[...] ఏమిటో విశ్లేషిస్తే...

- బిజీ బిజీ లైఫ్.
- కెరీర్ గురించి శ్రద్ధ పెరగడం.
- బిజినెస్ టూర్లు, ఇంటర్నెట్‌కీ, [...]బుల్ టీవీకి అతుక్కుపోవ[...]డాలు.

ఈ కారణాలు పురుషుల పరంగా[...]క్కువగా వున్నాయని, తమ భర్తల నుంచి 'సెక్స్'ను కోరుకునే స్త్రీ[...] అసంతృప్తితో వుంటున్నారని కూడా ఆ సర్వే పేర్కొందిట.



## ఆలోచించాల్సిన విషయం

కెరీర్, బిజినెస్ టార్గెట్, బిజీలైఫ్... [...]వన్నీ జీవితంలో ఓ భాగమే కావాలిగానీ, అవే జీవితం కాకూడదని [...]ార్యామణులు వాపోతున్నారట.

ఎప్పుడో మొక్కుబడిగా, హడావిడ[...] ముగించే సెక్స్ తమకొద్దనీ, సెక్స్ కోసం కూడా కొంత సమయం [...]ాయించి, మానసికంగా కూడా సెక్స్‌ని ఎంజాయ్ చేయాలని క[...]ుకుంటున్నారట.

చాలా సబబైన ఆలోచనా, కోరికా [...]ూ! వారంలో ఏదో ఓ రోజు ఖచ్చితంగా ఏకాంతం కోసం దంపతుల[...] కొంత సమయాన్ని సృష్టించుకుంటే మంచిది.

ఉమ్మడి కుటుంబాలు వున్నవాళ్ళు ఏదైనా హోటల్‌లో స్పెండ్ చేస్తే టెన్షన్స్ తగ్గి కొంత రిలీఫ్ కూడా కలుగుతుందని కొందరు సెక్సాలజిస్టులు చెబుతున్నారు. సీరియస్‌గా ఆలోచించాల్సిన విషయమే కదూ..!

-విరజ

దొరకటంతో మహదానంద పడిపోయాడు [...]గారావు. స్వరూప్ ఆఫీస్ కెళ్ళిపోగానే రంగారా[...] గారి దగ్గర చేరిపోయేవాడు గిరిధర్. ఆయ[...] చెప్పింది వినేవాడు. చెస్ ఆడేవాడు. దగ్గరగ కూర్చునివున్న అఖిలతో మాటామాటా కలి[...]వాడు. కళ్ళలో కళ్ళు కలిపేవాడు. అఖిల తె[...] ఇచ్చిన కాఫీ తాగటం, చిరునవ్వులు రువ్వట[...], ఆమె అందాన్ని కళ్ళతో జుర్రుకోవటం చేసే[...]డు.

అఖిలతో పరిచయమైనందుకు కౌన్‌బనేగా [...]రోడ్‌పతిలో విజయం సాధించినంతగా ఆనంద[...]డిపోయాడు. ఆమెను కౌగిలిలో బిగించడాని[...] అవకాశం కోసం ఎదురుచూడసాగాడు.

ఆరోజు... రాత్రి తొమ్మిదిగంటలు. నావె[...] చదువుతూ బెడ్‌మీద పడుకుని ఉన్నాడు గి[...]ధర్.

''టక్... టక్... టక్...'' ఎవరో మెల్లిగా [...]లుపులు తట్టిన శబ్దం.

లేచివెళ్ళి తలుపులు తీశాడు.

ఎదురుగా... మెరుపుతీగలా అఖిల. ఓ క్ష[...] చేష్టలుడిగి నిల్చుండిపోయాడు.

ఆమె చొరవగా లోపలికొచ్చి తలుపులు మ[...]సేసింది. రక్తం పాదాల నుండి శిరస్సు దాకా [...]కలిత్తినట్లనిపించింది. అతని అణువణువూ కంపించింది. ఓ క్షణం గుండె ఆగినట్లయింది.

''ఏంటలా అయిపోయారు?'' ఆ పిలుపు[...] ఆగిన గుండె లయ మొదలైంది.

''అ... అ... అఖిలా...?'' తడబడ్డాడు.

''నేనే, ఎందుకలా ఆశ్చర్యపోతారు?'' అంటూ చొరవగా వచ్చి బెడ్ మీద కూర్చుంది.

''ఏంటిలా వచ్చారు?'' అయోమయంగా, అపనమ్మకంగా అడిగాడు.

''మీకోసమే. దాగుడుమూతలెందుకు? మీరు నాకోసమే మా మామగారితో పరిచయం పెంచుకున్నారని అర్థం చేసుకోలేనంత వెర్రిదాన్ని కాను. మీ దొంగచూపులు, నాకోసం పడే పాట్లు... ఎప్పుడో మీ మనసును పట్టిచ్చాయి. నాకు మీ అవసరముంది. వచ్చాను'' కొంటెగా పెదవి నొక్కిపట్టి నవ్వింది.

అతని ఒళ్ళు పులకరించింది. మనసు పరవశించింది.

అంతే...

ఆలస్యం చేయలేదతను. ఆమాంతం అఖిలను వాటేసుకున్నాడు. అతని కౌగిలిలో మన్మ[...] వింటినారిలా వంగిందామె. [...] మోమును ముద్దులతో ముం[...] అధరాల్ని చుంబించి... చుం[...] అక్కడి నుండి బుగ్గలపైకి చే[...] బుగ్గల్ని పిండేసుకున్నాడు.

ఆలస్యం చేయలేదతను. ఆమాంతం అఖిలను వాటేసుకున్నాడు. అతని కౌగిలిలో మన్మథుడి వింటినారిలా వంగిందామె.

ఆమె మోమును ముద్దులతో ముంచెత్తాడు. అధరాల్ని చుంబించి... చుంబించి... అక్కడి నుండి బుగ్గలపైకి చేరి పాలబుగ్గల్ని పిండేసుకున్నాడు.

గులాబి అందం, మల్లె సోయగం, జాజి పరిమళం కనిపిస్తూంటే ఉక్కిరిబిక్కిరైపోయాడు. చీర కుచ్చెళ్ళమీదకు అతని చేతులు వడివడిగా చేరుకున్నాయి.

అంతలో దబ దబమని ఎవరో తలుపులు బాదుతున్న శబ్దం.

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. పక్కన అఖిల లేదు. తను చదువుతూ, చదువుతూ నిద్రలోకి జారుకుంటూ వదిలేసిన నావెల్ పక్కనే వుంది.

''ఛ... ఛ... ఎంత అందమైన కల. మధ్యలో డిస్ట్రబయిపోయింది'' అనుకుంటూ లేచి వెళ్ళి తలుపులు తీశాడు.

[...]దురుగా కృష్ణమూర్తి.

''ఏంట్రా, ఈవేళప్పుడొచ్చావ్? ఏంటి [...]గతి?'' అడిగాడు.

''మా నాన్నకు హార్ట్‌ఎటాక్ అని ఫోనొచ్చింది. [...]రియస్‌గా వుందిట. ఊరెళ్తున్నా డబ్బు తక్కువగా వుంది. నీదగ్గరున్నంతా ఇచ్చెయ్. తిరిగొచ్చాక ఇస్తా'' గడగడా చెప్పాడు కృష్ణమూర్తి.

బీరువా తీసి డబ్బు లెక్కపెట్టి ఇచ్చిపంపాడు.

కృష్ణమూర్తి వెళ్ళిపోయాక చాలాసేపటి దాకా నిద్రరాలేదు. ఆ కల మళ్ళీ రాలేదు. కలలోనే అనుభవం ఇంత మధురంగా వుంది. నిజంగా కౌగిలిలో బిగించి నలిపేస్తే జీవితం ధన్యమైపోతుంది. ఆలస్యం చేయకుండా ముగ్గులోకి దింపేయాలనుకున్నాడు.

గిరిధర్ ఎదురుచూస్తున్న అవకాశం రానే వచ్చింది. అఖిలభర్త పనిమీద హైద్రాబాద్ వెళ్ళాడు. రంగారావుగారు మేరేజ్ వుంటే పొరుగూరికెళ్ళారు. ఇంట్లో అఖిల ఒక్కత్తే వుంది.

రాత్రి తొమ్మిది దాటాక వెళ్ళి తలుపు తట్టాడు. అఖిల తలుపులు తీసింది.

''మీ మామగారు రాలేదా?'' ఇంట్లో నడుస్తూ అడిగాడు.

''రాలేదండీ''

''కూర్చోవచ్చా'' అడిగాడు.

''కూర్చోండి''

ఛేర్‌లో కూర్చున్నాడు.

''అఖిలా చాలాకాలం నుండి మీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను'' సూటిగా విషయం లోకి వస్తూ అన్నాడు.

అతడు రాత్రివేళ రావటం... అదీ ఎవ్వరూ లేని సమయంలో రావటం, ఓ విషయం చెప్పాల నటం... ఆమెను అయోమయంలో పడేసింది. అతనికీ, తనకూ మధ్య పరిచయమున్నా అలాంటి సీన్‌ను ఎప్పుడూ ఊహించలేదామె. శరీరం అదో లాంటి గగుర్పాటుకు గురైంది.


''ఏంటో చెప్పండి?'' అంది తేరుకుంటూ.

''అఖిలా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వంటే నాకు చాలా ఇష్టం. నీకోసమే లీవ్ పెట్టి ఇంటి చుట్టూ తిరుగుతున్నాను. నీకు పెళ్ళయి పదిసంవత్సరాలవుతున్నా పిల్లల్లేరు. మీ ఆయన పిల్లల కోసం రేపోమాపో రెండోపెళ్ళి చేసుకోడని గ్యారంటీ ఏం లేదు. మీ ఆయన రెండోపెళ్ళి చేసుకుని, నీ గురించి పట్టించుకోడు. నీ జీవితం నరకమవుతుంది. అది చూసి నేను తట్టుకోలేను. నల్గురూ నిన్ను గొడ్రాలనటం, మీ ఆయన సవతిని తేవటం నీకిష్టమా? తట్టుకోగలవా? నోటితో పోయేదానికి గొడ్డలిదాకా ఎందుకు. గుట్టుచప్పుడు కాకుండా నాలో ఐక్యమైపో. కోరికా తీరుతుంది. జీవితం పిల్లలతో నందనవనమవుతుంది'' అన్నాడు కళ్ళలోకి చూస్తూ.

ఆమె ముఖం కోపంతో ఎర్రబడింది.

''మిస్టర్ గిరిధర్, ముందు బయటకు నడు'' కోపంగా అంది.

''ప్లీజ్ అఖిలా... ఆలోచించు. నీ మంచికోరి చెబుతున్నా. నీకు ఇంతకంటే మరో మార్గం




లేదు. పదినిముషాలు కళ్ళుమూసుకుంటే జీవితమంతా సంతోషమే'' చెప్పాడు.

''పిల్లలు కావాలంటే ఇలాంటి నీతిమాలిన పనులే చేయాల్సిన అవసరం లేదు. మగాడు రెండోపెళ్ళి చేసుకోవాల్సిన అవసరమూ లేదు. నా భర్త గురించి నాకు తెలుసు. గెటౌట్'' సివంగిలా అరిచింది.

అదిరిపడ్డాడు గిరిధర్. ఆలస్యం చేస్తే చుట్టుపక్కల అందరినీ పోగేసేలా వుంది. పరువు బజారున పడకముందే తప్పుకోవటం మంచిదని బయటపడ్డాడు.

తను ఊరినుండి తిరిగొచ్చేసరికి గిరిధర్ చెప్పాపెట్టకుండా ఇల్లు ఖాళీచేసి ఎక్కడికెళ్ళాడో అర్థంకాక ముసలాయన దిగులు పడిపోయాడు.

పీడ విరగడయిందనుకుంది అఖిల.

★★★

కథ చదవటం పూర్తి చేసి భారంగా శ్వాస పీల్చి వదిలాడు భాస్కర్రావు. భార్య వసంత గుర్తొచ్చింది. తన కాపురం గుర్తొచ్చింది.

భాస్కర్రావుకు పెళ్ళయి పదేళ్ళవుతున్నా పిల్లల్లేరు. తనలో ఏ లోపం వుండదని విశ్వాసం. రెండోపెళ్ళి చేసుకుంటే పిల్లలు పుడతారని బలమైన నమ్మకం.

''పెళ్ళయి పదేళ్ళవుతున్నా పిల్లల్లేరు. రెండో పెళ్ళి చేసుకుంటా'' అంటాడు భాస్కర్రావు.

''పిల్లలు కావాలంటే రెండోపెళ్ళే చేసుకోవాల్సిన పనిలేదు దత్తత తెచ్చుకుందాం'' అంటుంది వసంత.

ఈ విషయమై రోజూ వాగ్వివాదమే.

ఉదయం వసంతతో ''త్వరలో మళ్ళీ పెళ్ళి చేసుకుంటా'' అంటూ తెగేసి చెప్పాడు.

వసంత వద్దని అరిచింది. మొత్తుకుంది. ఏడ్చింది. భార్యను గడ్డిపోచలా విదిల్చి ఇంట్లోనుండి బయటపడ్డాడు.

ఆ కథ భాస్కర్రావులో ఆలోచనలు రేపింది.

'తనలో ఏ లోపం లేదని, మళ్ళీ పెళ్ళి చేసుకుంటే పిల్లలు పుడతారని తనకు బలమైన నమ్మకం. అలాంటి నమ్మకమే వసంతకూ వుండవచ్చు. వసంతలో లోపం లేదని నిరూపించుకోడానికి, పరీక్షించుకోడానికి, భర్త రెండోపెళ్ళి చేసుకోకుండా అడ్డుకోడానికి ఇలా... వసంత ఆలోచిస్తే...' ఆ ఆలోచనకే వణికిపోయాడు.

'పిల్లల్లేరని భార్యను బాధపెట్టి, రెండోపెళ్ళి చేసుకోవడం కంటే లోపం ఎవరిదైనా అనాథను దత్తత తీసుకొని జీవితాన్ని ఆనందంగా గడపడమే నయం అని ఓ నిర్ణయానికొచ్చి ఇంటిదారి పట్టాడు భాస్కర్రావు.

★


ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

ముత్యాల సరాలు

**కష్టేఫలి - నిజమా ?**

కష్టేఫలి, అనే మాట అన్ని సందర్భాలలోనూ నిజం కాదు. ఎంత కష్టపడ్డా ఒకే ఫలితం అనే సణుగుడు కూడా వింటూ ఉంటాం. అన్నీ దైవ నిర్ణయం ప్రకారమే జరుగుతాయి. దేవుడు మనకిచ్చిన దానితో తృప్తి పడాలి.

దేవుని రాజ్యాన్ని ఒక ద్రాక్షతోట యజమానితో పోల్చవచ్చు. ఒకరోజు ఉదయం అతను కొందరు కూలీలను పిలిచి రోజుకు కూలి ఇంత అని పని మొదలు పెట్టించాడు. కాసేపటికి పని పూర్తయేలా లేదని, మరికొందరు కూలీలను పనిలోకి దించాడు. అలా మూడు నాలుగు దఫాల తరవాత సాయంత్రం 5 గంటలప్పుడు కూడా మరికొందరు కూలీలను పెట్టాడు. కూలీ ఇచ్చేటప్పుడు అందరికీ సమానంగా ఇచ్చాడు. ఉదయాన్నే వచ్చినవాళ్లు సణిగారు. వారికి ఆయన జవాబు ఇది : మీకిస్తా నన్నది ఇచ్చానా లేదా ? మిగతా వారితో మీకెందుకు ? ఇది దైవేచ్ఛ ఎవరికి ఎంత వ్రాసి వుంటే అంత. ఇది యేసు క్రీస్తు చెప్పిన ఉదాహరణ. ఇలాంటివి కోకొల్లలుగా ఉన్నపుస్తకం పేరు "ప్రేమబాట". మాకు వ్రాస్తే మీకు ఉచితంగా పంపిస్తాం. యేసు జీవిత చరిత్ర, ఆయనపై విమర్శలు వ్యాఖ్యలు ఇంకా ఎన్నో ఉంటాయి.

ఇదీ అడ్రస్

నిరీక్షణ
పోస్టుబాక్స్ నెం.608
సీతమ్మధార, విశాఖపట్నం - 530 013

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం